# నేడు ఏడుపాయల్లో టెండర్లు

**పాపన్నపేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత క్షేత్రంలో ఏడాది పాటు వివిధ విక్రయాలు నిర్వహించుకునేందుకు దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆలయ పరిసరాల్లోని పాలక మండలి కార్యాలయంలో కొబ్బరికాయలు, తలనీలాలు, ఒడి బియ్యం, కొబ్బరి ముక్కలు, పూజా సామాగ్రి, ఎంటర్‌టైన్మెంట్ ఎగ్జిబిషన్ తదితర విక్రయాలపై హక్కు పొందేందుకు ఓపెన్ టెండర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. టెండర్లలో పాల్గొనేందుకు కొబ్బరికాయల విక్రయాలకు రూ.8 లక్షలు, తలనీలాలకు రూ.3 లక్షలు, కొబ్బరిముక్కలకు 3 లక్షల 50వేలు, పూజా సామాగ్రి విక్రయించుకునేందుకు రూ.8 లక్షలు, ఎంటర్‌టైన్‌మెంట్ ఎగ్జిబిషన్‌కు 1లక్ష, ధరవత్తు సొమ్మును ఏడుపాయల దేవస్థానం పేరున డిడిరూపంలో తీసుకుని టెండర్‌లో పాల్గొనవచ్చన్నారు. ఉత్సాహం ఉన్న టెండర్‌దారులు సోమవారం ఏడుపాయల కార్యాలయంలో నిర్వహించే టెండర్‌లో డిడిలు ఆలయ అధికారులకు సమర్పించి తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలని చైర్మన్, ఈఓలు పేర్కొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నర్సాపూర్‌లో ఎన్ఎంఎంఎస్ ఎంట్రెన్స్ పరీక్షలు

**నర్సాపూర్, డిసెంబర్ 10.ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆది వారం నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) 8 వతరగతి విద్యార్థులకు ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించామని ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ ఎంట్రెన్స్ పరీక్షకు మొత్తం 127 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5 మంది హాజరు కాలేదన్నారు. అయితే 122 మంది విద్యార్థులు హాజరై ఈ ఎంట్రెన్స్ పరీక్షను రాశారని తెలిపారు. ఈ ఎంట్రెన్స్ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి 12వేల రూపాయిలు విధ్యార్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ విదంగా 6 సంవత్సరాల వరకు ఆ విద్యార్థి ఖాతాలో జమచేస్తారని చెప్పారు. ఈ అవకావాన్ని 8 వతరగతి చదువుతున్న విధ్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో సాదించుకోవాలని ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు. అ ఎంట్రెన్స్ పరీక్షా కేంద్రం కు చీఫ్ సూపరిండెంట్ గా తారాసింగ్ వ్యవహరించగా డిపార్ట్‌మెంటల్ అధికారిగా సామ్య వ్యవహరించారు. వీరితో పాటు 6 మంది ఇన్విజిలేటర్స్ ఈ పరీక్షలు నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## 'ఆరోగ్యశ్రీ'ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**

**గజ్వేల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్న రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి తెలిపారు. ఆదివారం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశినాథ్‌తో కలిసి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఆరోగ్య బీమా రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలవరకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాము, డాక్టర్ రాజేష్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్‌రెడ్డి, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఆసుపత్రి ఆరోగ్యశ్రీ సిబ్బంది వెంకట్‌రెడ్డి, నర్సింలు, నరేందర్, గంగల సురేందర్, పి.సంతోష్, మహేందర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ శాసనసభ్యులు



మంత్రిని కలిసిన మాజీశాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త :** హుస్నాబాద్ శాసన సభ్యులుగా గెలుపొంది రాష్ట్ర బిసి సంక్షేమశాఖ,రవాణాశాల మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ఆదివారం హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన కమిషనర్...**

ఎమ్మెల్యే, బిసి సంక్షేమ, రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను ఆదివారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందిచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ అభివృద్ధిపై చర్చించినట్లు కమిషనర్ తెలిపారు.వచ్చే మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి హాజరవుతాని మంత్రి చెప్పినట్లు సూచించారు.

## ఆటో డ్రైవర్ల ఆందోళన, రాస్తారోకో



శివ్వంపేటలో ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు

**శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు ఆదివారం శివ్వంపేటకు ఉదయాన్నే చేరుకొని నర్సాపూర్-తూప్రాన్ రహదారిపై ఆందోళన చేస్తూ రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. అనేక సంవత్సరాలుగా ఆటోలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకున్న బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితమనే ప్రకటనతో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తరుణంలో తమకు ఎటు తోయలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పునరాలోచించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 15 వేల రూపాయల భృతి చెల్లించి ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల యూనియన్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె. ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులు అనిల్, నాయకులు కుమ్మరి పాండు, కె.రమేష్‌గౌడ్, మెదక్ ఆంజనేయులుగౌడ్, చాంద్‌పాషా, ఇబ్రహీం, ఎం.ప్రశాంత్, పి.ప్రవీణ్, గొల్ల ప్రశాంత్, ఇతర ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## కొంప ముంచిన గూగుల్ మ్యాప్

**గౌరవెల్లి ప్రాజెక్టులో చిక్కుకుపోయిన వ్యాన్**

**హుస్నాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త :** దారి తెలియక గూగుల్ మ్యాప్ పెట్టుకుని ప్రయాణం చేసిన వ్యాన్‌డ్రైవర్ కొంప ముంచిది గూగుల్‌మ్యాప్. వివరాల్లోకి వెళ్తే ఆదివారం తెల్లవారు ఝామున పాల ప్యాకెట్‌ల వ్యాన్ హుస్నాబాద్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంలో డ్రైవర్‌కు రహదారిపై అవగాహన లేకపోవడంతో తన ఫోన్‌లో నందారం స్టేజీ వద్ద గూగుల్‌మ్యాప్ ఆన్ చేయడంతో సూటిగా దారి చూపడంతో చీకట్లో వ్యాన్ నడుపుకుంటూ వర్షాల వల్ల వచ్చిన నీరు అనుకుని ముందుకు వెళ్తుండగా పోనుపోను లోతుపెరిగి వ్యాన్ క్యాబిన్ వరకు నీరు వచ్చి వ్యాన్ ఆగిపోవడంతో డ్రైవర్‌తో సహ మరో ముగ్గురు వ్యాన్ దిగి మెల్లిగా వ్యాన్ దిగి సమీపంలోని జాలువాయితండాకు వెళ్లి విషయం గ్రామస్థులకు వివరించగా గ్రామస్థులు వ్యాన్‌ను జెసిబి సహాయం ద్వార వెనక్కి లాగి కష్టంతో భయటకు తీసారు.ఇదిలా ఉండగా గత నాలుగు నెలల క్రితం ఒక లారీ ఇలాగే ఇరుక్కుపోయిన విషయం తెలిసిందే.ఈ విషయంపై అధికారులు స్పందించి ఆ దారిన వెల్లకుండా ఏర్పాటు చేసిన స్టాపర్లను నిలబెట్టడంతో పాటు అటు దారి లేదనే సూచికను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



జెసిబి సహాయంతో వ్యాన్‌ను బయటకు లాగుతున్న దృశ్యం

# పేదవారికి కార్పొరేట్‌స్థాయిలో వైద్యం

**వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం**



మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

ఇచ్చినమాట ప్రకారమే ఆరుగ్యారంటీల అమలులో భాగంగా ముందుగా మహాలక్ష్మీ పథకాన్ని, రాజీవ్ ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. జోగిపేట ఆర్టీసీ బస్టాండులో ఆదివారం మహాలక్ష్మీ, రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల తరువాత కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగానే ముందుగా రెండింటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మీ పథకంకింద రాష్ట్రంలోని మహిళలు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రాష్ట్రం సరిహద్దుల వరకు ఎలాంటి ఖర్చులేకుండా ప్రయాణించవచ్చన్నారు. అలాగే ప్రతీ పేదవాడికీ కార్పొరేట్‌స్థాయిలో వైద్యం అందాలనే సదుద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పది లక్షల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు. రానున్న వందరోజుల్లో మిగతావి అమలు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోనూ యాభై పడకల ఆసుపత్రిని త్వరలో తీసుకువస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగానే ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గాన్ని విద్యా, వైద్యం, రోడ్లు అవసరానికి తగ్గట్లు అభివృద్ధి చేసుకుందామన్నారు. అంతకుమందు జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం రెండు బృహత్తరమైన పథకాలను అమలుచేస్తుందని, ఇవి మహిళలు, పేద వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం ఆర్టీసిబస్సులో మహిళలతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ, కూతురు త్రిష అందోలు వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి రీజినల్ మేనేజర ప్రభులత, డిపో మేనేజర్ ఉపెందర, కంట్రోలర్స్ జీవరత్నం,ఫక్రుద్దీన్, సి.హెచ్.ఎస్.రెడ్డి, కె.విజయ్‌గౌడ్, వీరేశం, జి.ఎస్.గౌడ్, విక్రమ్, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు డాకూరి శంకర్, చిట్టిబాబు, రేఖాప్రవీన్, సురేందర్ గౌడ్, హరిక్రిష్ణగౌడ్, కొరబోయిన నాగరాజు, చందర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఆర్డీవో పాండు, కాంగ్రెస్ నాయకులు డాకూరి వెంకటేశం, పట్లోల్ల ప్రవీణ్, సార శివకుమార్, కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ చెంత...భక్తులకు దోపిడీ చింత

**పాలక మండలి చైర్మన్ సేవ కోసమా, పెత్తనం కోసమా ఆదాయం కోట్లు...సౌకర్యాల పాట్లు**

**పాపన్నపేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:**

దుర్గమ్మ దైవ దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు అందినకాడికి దోచుకుంటున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.ఇందుకుసంబంధించి వివరాల్లోకి వెళితే... ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకునేందుకు రాష్ట్రంతో పాటు పరిసర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి భక్తులు లక్షలాదిగా చేరుకుని దైవదర్శనం చేసుకుంటూ ఉంటారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండటంతో ఆలయ ఆదాయం అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఆదాయం పెరుగుతూ వస్తున్నా ఆలయానికి చేరుకున్న భక్తులకు మాత్రం కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమవతున్నారని చెప్పడం అతిశయోక్తి కాదు. పవిత్ర పుణ్యక్షేత్రంలో పూజా సామాగ్రి విక్రాయలు లేకపోయినా ఏడుపాయల్లో మాత్రం పూజా సామాగ్రి విక్రయించుకునేందుకు టెండర్లు పిలవడంవెనుక అంతర్యం ఏమిటని భక్తులు వాపోతున్నారు.

**కోరికలు తీర్చుకునేందుకు వస్తే దోచుకుంటున్నారు...**

కోరికలు తీర్చుకునేందుకు ఆమ్మవారి సన్నిదికి చేరుకుంటే ఆలయానికి చేరుకున్న భక్తులకు కుచ్చుటోపిలు పెట్టి పంపిస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి బోనం సమర్పించేందుకు 200 వందల రూపాయల నుంచి 5వందల రూపాయల వరకు ఆలయానికి సమర్పించుకోవాల్సిన అవసరం నెలకొంది. మూగజీవాలను సమర్పించడానికి వచ్చిన భక్తులకు బొట్టు బాపటి పేరున కొందరు ప్రత్యేక్షమై 5 వందల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

**పూజా సామాగ్రిలోనే దోపిడే...**

భక్తి కోసం ఆలయానికి వచ్చే భక్తులను పూజా సామాగ్రి అందించడంలోనే దోచుకుంటున్నారు. అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించేందుకు పూజా సమానరగి కొనగులు చేయడానికి వెళితే ఏకంగా రూ. 250 సామాగ్రి అంటగడుతున్నారు. రూ. 60 చర, రూ. 10 బియ్యం, రూ. 20కుడుకలు, రెండు పసుపు కొమ్మలు పెట్టి 250 రూపాయలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా నిమ్మకాయల దండ 150 నుంచి రూ. 200 వరకు, నూతనవాహనం పూజా సామాగ్రి కొనుగోలు చేయడానికి వెళితే మాత్రం 5వందల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అదేమిటని అడిగితే ఆలయ అధికారులు టెండర్లు నిర్వహించి పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించినట్లు వెల్లడిస్తున్నారు.

**పూజా సామగ్రి టెండర్లు వెనుక ఆతర్యమేమిటి...**

రాష్ట్రంలోని ఏ ఇతర పుణ్యక్షేత్రాల్లోనూ పూజా సామాగ్రి విక్రయాలు దేవస్థాన వారు టెండర్లు నిర్వహించరు.కాని ఏడుపాయల వనదుర్గా భవాని మాత క్షేత్రంలో మాత్రం పూజా సమాగ్రి టెండర్లు నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, పాలక మండలి చైర్మన్, సభ్యులు భక్తులను దోపిడి చేసే విధానానికి స్వస్థి పలకాల్సిన అవసరం ఉందని భక్తులు సూచిస్తున్నారు. ఆలయానికి వచ్చ భక్తుల కోసం విడది గృహాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అమ్మవారి సన్నిదికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కల్గకుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



వనదుర్గమ్మ దర్శనానికి బారులతీరిన భక్తులు (ఇన్‌సెట్‌లో భవానిమాత)

## వనదుర్గమ్మ క్షేత్రంలో భక్తుల కోలాహలం

**పాపన్నపేట, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదూర్గ భవాని మాత ఆలయం ఆదివారం భక్తులసందడితో కోలాహలంగా మారింది. కార్తీకమాసం, రెండవ శనివారం, ఆదివార సెలవు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు శనివారం రాత్రికే పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో, మదుగుల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం నింపడం, బోనాల సమర్పణ, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున అర్చకులు అమ్మవారికి వేదమంత్రాలు మధ్య అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు, రంగురంగు పూలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్, ఈఓ మోహన్ రెడ్డి సిబ్బందితో కలిసి తగు ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, పార్థివశర్మ, నాగరాజుశర్మ, మురళి శర్మ, రాజశేఖర్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## నాచగిరి లక్ష్మీనృసింహునికి ప్రత్యేక పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు(ఇన్‌సెట్‌లోలక్ష్మీనృసింహస్వామి)

**వర్గల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అలంకరణ, విశేష పూజలను నిర్వహించారు. కార్తీకమాసంలో చివరి ఆదివారం కావడంతో జంట నగరాలతోపాటు వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీకమాసం సందర్భంగా 200 మంది జంటలు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, 13 జంటలు స్వామివారి కళ్యాణం జరిపించగా, 9 మంది జంటలు స్వామివారి నిజాభిషేకాలు ఆచరించారు. అలాగే దేవాలయంలో జగదయ్య వెంకటలక్ష్మీలు నిర్మించిన శ్రీసత్యనారాయణస్వామి ఆలయ 26వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ పర్యవేక్షణలో సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండులు తగిన ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వానికి సహకరిస్తూ సమస్యలు సాధించుకుంటాం

**-ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గ సభ్యులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి అభినందనలు తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పెండింగ్ బకాయిలు, డీఏలు విడుదల చేయాలని, జీవో 317, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేయాలని నూతన ప్రభుత్వం చిత్తశుద్ధితో సమగ్ర ప్రణాళికతో జాప్యం లేకుండా పూర్తి చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎస్టీయూ టీఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా రాజగోపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పోచయ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు రాజాగోపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పోచయ్య, ఫైనాన్స్ సెక్రెటరీ కిష్టయ్య, ప్రణీద్ కుమార్, అశోక్, రాజు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నేతలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు వహీద్‌ఖాన్ అదివారం రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో అ పార్టీకి రాంరాం చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అధ్వర్యంలో హైదారాబాద్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా అయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కాగా వహీద్‌ఖాన్ గత కొన్ని యేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేసి బిఆర్ఎస్‌లో చేరారు. తిరిగి వహీద్‌ఖాన్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి స్వంత గూటికి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో అర్షద్, పూజల గోపికృష్ణ, మున్నా, ఇమ్రాన్, సృజన, రితేష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు వహీద్‌ఖాన్

## 18 నుంచి మల్లిలో మల్లన్న జాతర ఉత్సవాలు

**న్యాల్‌కల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని మల్లి గ్రామంలో ప్రతి సంవత్సరంలా ఈ ఏడాది మల్లన్న స్వామి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం గ్రామస్థులు సమీక్షించారు. ఈ నెల 18వ తారీఖు నుంచి 27వ తేదీ వరకు గ్రామంలో మల్లా జారత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్థులు తీర్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్, మండల సర్పంచులు ఫోరం ఉపాధ్యక్షులు మారుతి, ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి ఆత్మ కమిటి డైరెక్టర్ బడక రాజు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు భీమన్న, మొగులప్ప, విఠల్, సంజురెడ్డి, మల్‌రెడ్డి, వైద్యనాథ్, కృష్ణారెడ్డి, బసవరాజ్, యువజన నాయకులు మహేష్, నగేష్, రాకేష్, పండరి పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధికి తరలివచ్చిన భక్త జనం



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

**కొమురవెల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనానికి అదివారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్తిక మాసం చివరి అదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి అభిషేకం,కళ్యాణం, పట్నాలు వేసి స్వామి వారి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మను దర్శించుకున్నారు. ఎల్లమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధానఅర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ అర్చకులు, సిబ్బంది, ఒగ్గు పజారులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీ సంతోషి మాత సత్యనారాయణస్వామి సహిత శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం నుండి కోమటిబండ మిషన్ భగీరథ సంప్‌హౌజ్‌వద్ద ఉన్న శ్రీఉమా సంగమేశ్వరస్వామి క్షేత్రం వరకు ఆదివారం నిర్వహించిన పాదయాత్రను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక వన భోజనాల కార్యక్రమంలో భాగంగా పాదయాత్రగా వెళ్లడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా శివుడికి అభిషేకం, తులసీదాత్రి నారాయణ పూజ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వనభోజన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజశేఖరశర్మ, ఉప్పల నర్సయ్య కుటుంబసభ్యులు,పాల్గొన్నారు.



కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభిస్తున్న రాజమౌళి

# రసాబాసగా మారిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం

**బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం**

**జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను నిలదీసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి.. ప్రొటోకాల్ వివాదం**

**నర్సాపూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభ కార్యక్రమం రసాబాసగా మారింది. ప్రొటోకాల్‌పై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వాగ్వాదం చెలరేగింది.ప్రభుత్వ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని ఆహ్వానించకపోవడంపట్ల బిఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రొటోకాల్ ఎందుకు పాటించడంలేదని జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేశ్‌ను నిలదీశారు. నర్సాపూర్‌లో ప్రొటోకాల్ అంశంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్నారు. రాజ్యాంగానికి లోబడి ప్రతి పౌరుడు ప్రొటోకాల్‌ను అనుసరించాలని, ప్రభుత్వ పథకాలు అందరికి అందాలని, ప్రజలకోసం ప్రవేశపెట్టె పథకంలో ప్రొటోకాల్ పాటించకపోవడం ఏమిటని బిఆర్ఎస్‌నాయకులు ప్రశ్నించారు.ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రొటోకాల్ పాటించకుండా శుక్రవారం నిర్వహించిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణ ప్రారంభ కార్యక్రమానికి ఒక మహిళా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని ఆహ్వానించక పోవడం పట్ల బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. దీంతో ఎమ్మెల్యే సునీతారెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించకుండానే అక్కడినుండి వెళ్లిపోయారు. ఈమేరకు అధికారులు మళ్లీ ఎమ్మెల్యే సునీతారెడ్డిని రావాలని కోరగా ఆమె రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించడానికి స్టేజీ వద్దకు రాగా కాంగ్రెస్ నాయకులు అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో జరగాల్సిన ఈకార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఎలా వస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఆమె మండిపడ్డారు.



ప్రొటోకాల్ వివాదంపై జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేశ్ ను నిలదీస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జోక్యం చేసుకొని అధికారులు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానించిన మేరకు వచ్చామన్నారు. దీంతో ఆమె ఆగ్రహంతో వెళ్లిపోయారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేశ్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి విషయం తెల్పగా ప్రొటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన ఆదేశించారు.ఈదశలో అధికారులు ఎమ్మెల్యే సునీతారెడ్డిని మళ్లీ రావాలని కోరగా ఎమ్మెల్యే సునీతారెడ్డి స్టేజీవద్దకు రాగానే కాంగ్రెస్ నాయకులు అక్కడే ఉండటం చూసి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించనని చెప్పి వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల సమక్షంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్ ను అవిష్కరించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రి లోపలే ఉండి హాజరు కాలేకపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేశ్, జిల్లా వైద్యాధికారి చందులాల్‌నాయక్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ కమలాద్రి,మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయ నిర్మల, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మిర్జాబేగ్, డాక్టర్లు వికాస్ ల జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,కౌన్సిలర్‌లు రాంచందర్, యాదగిరి, సరిత ఆంజనేయులుగౌడ్,నాయకులు సత్యంగౌడ్, పంబళ్ళ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటున్న నాయకులు

## మొక్కు తీరింది..కల ఫలించింది

**రేణుక ఎల్లమ్మ మాతకు పూజలు చేసిన ఎమ్మెల్యే**

**అమ్మోరు తల్లికి 202 కొబ్బరికాయలు కొట్టిన భక్తులు**

**నందిగామ డిసెంబరు10,ప్రభాతవార్త :** నందిగామ మండలం అంతిరెడ్డిగూడ,జంగోనిగూడ గ్రామాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాకతో పండగ వాతావరణం నెలకొంది.తమ అభిమాన నేత వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలవాలని స్థానిక యువకులు మేక్మోంద పవన్, మెక్మోంద ఆనంద్‌లు అంతిరెడ్డి గూడ శివారులో ఉన్న ఈదుల రేణుక ఎల్లమ్మ మాతను మొక్కుకున్నారు.వీర్లపల్లి శంకర్ అన్న గెలిస్తే ఇరువురు 202 కొబ్బరికాయలు కొడతామని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో శంకరన్న గెలిచిన ఆనందంలో ఆదివారం ఉదయం ఈదుల రేణుక ఎల్లమ్మ మాతకు 202 కొబ్బరికాయలు కొట్టి అమ్మోరు తల్లికి పూజలు చేశారు.పూజల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు ఇరువురిని ఆనంద్ పవన్‌లను అభినందించి అమ్మోరు తల్లి పూజలలో పాల్గొన్నారు.ఈ పూజ కార్యక్రమంల్లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రామ్‌రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింహులు,సీనియర్ కాంగ్రెస్ నేత దేవల్లే శంకరయ్య గౌడ్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి, దేవల్లే కుమార్ గౌడ్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ,దేవల్లే మల్లేష్ గౌడ్, కుదూరం వెంకటరెడ్డి,అబ్బుల్ గని,తుమ్మల నరసింహులు యాదవ్, శ్రీశైలం గౌడ్, కుమ్మరి కృష్ణ,తీగాపూర్ ఆంజనేయులు, చిందం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## స్వామియే.. శరణమయ్యప్ప

**పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

**నందిగామ డిసెంబరు10,ప్రభాతవార్త :** నందిగామ మండలం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అన్నదాన ప్రభు జిల్లెల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మంచి జరగాలని వారు అయ్యప్పను వేడుకున్నారు.అంతకుముందు అన్నదాన ప్రభు జిల్లెల రామ్ రెడ్డి కుటుంబ సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేణుగోపాల్ గౌడ్, ప్రముఖ పారిశ్రామికవేత్త జందాగూడం గోవర్ధన్ సెట్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లి శంకర గౌడ్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార స్వామిగౌడ్,నాయకులు బి లక్ష్మయ్య యాదవ్,బి.సుదర్శన్ గౌడ్, తుమ్మల నరసింహ యాదవ్,చించేటి కృష్ణ,బి.కృష్ణ యాదవ్, హరి జీవన్,నంబ రాజు,పిట్టల రాములు,పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పూర్వ స్నేహితులు

**నందిగామ డిసెంబరు10,ప్రభాతవార్త :** షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వీర్లపల్లి శంకర్‌ను ఆదివారం నందిగామ మండల కేంద్రానికి చెందిన పారిశ్రామికవేత్తలు,పూర్వస్నేహితులు రేగొండ రఘునందన్ రెడ్డి, కుంచం మదన్ మోహన్ గుప్తాలు కలిసి పూలే బోకే ఇచ్చి అభినందించారు. ఎమ్మెల్యే అయిన శుభ సందర్భంగా స్వీట్లు తినిపించి ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎదిగిన కొద్దీ ఒదగాలన్న తత్వం కలిగిన వీర్లపల్లి భవిష్యత్తులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కాలని వారు భగవంతుని వేడుకుంటున్నట్లు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నందిగామ మండల కేంద్రానికి చెందిన రేగొండ రాధాకృష్ణా రెడ్డి,రేగొండ రమేష్ రెడ్డి,రేగొండ రంజిత్ రెడ్డి,రేగొండ సాయి వర్ధన్ రెడ్డిలు కలిసి పూలమాల వేసి శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.

## అన్నా మీరే ఆదర్శం...మీ వెంటే నడుస్తా

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ**

**నందిగామ డిసెంబరు10,ప్రభాతవార్త :** పికల్లోతు కష్టాల్లో నుండి నన్ను గట్టెక్కించి ఎమ్మెల్యేను చేశావు...నేను మీకు ఏమిచ్చినా సరిపోను.. అన్నా మీరే మాకు ఆదర్శం ,మీ వెంటే నడుస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ఆదివారం నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు ఇరువురు కలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యేను చూసిన శంకర్ వెంబడే అన్నా అంటూ నవ్వుతూ వెళ్లి ప్రతాప్ రెడ్డిని ఆలింగనం చేసుకోవడంతో అక్కడున్న వారి మొహాల్లో నవ్వులు పువ్వులైవిరి సాయి. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి జాండగూడెం వేణుగోపాల్ గౌడ్, ప్రముఖ పారిశ్రామికవేత్త జాండ గూడెం గోవర్ధన్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జె.రాంరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకర్యగౌడ్ ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి,దేపల్లే కుమార స్వామి గౌడ్,ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్,తుమ్మల నరసింహులు యాదవ్,పిట్టల రాములు,బి.జంగయ్య గౌడ్ ఉన్నారు.

## ఎన్నికల్లో గెలుపోటములు సహజం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, వచ్చిన ఫలితాలను సమీక్షించి..ప్రజల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కల్లెం జంగారెడ్డి గార్డెన్స్‌లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు సార్లు తనకు ప్రజాసేవ చేయడానికి అవకాశమిచ్చిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ ఫలితాలతో కార్యకర్తలెవరూ అధైర్య పడవద్దని..తాను అండగా ఉంటానని కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. బిఆర్ఎస్ (టిఆర్ఎస్) అంటేనే ఉద్యమాల పార్టీ అని..తాము అధికార పక్షమైన..ప్రతిపక్షమైన ప్రజల కోసమే పోరాడుతామన్నారు. నియోజకవర్గంలో రూ.2931కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సాధ్యం కానివని..కాంగ్రెస్ ప్రభుత్వానికి నాలుగు నెలలు సమయమిద్దామని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన ప్రతిపక్షమై పోరాడుదామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ నెల 9న ఇస్తానన్న రైతు బంధు, వరి దాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటామని చెప్పారు కాని ఇప్పటి వరకు దాని ప్రస్తావన లేదని విమర్శించారు. అదేవిధంగా ఎన్నికల్లో తన గెలుపుకోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకునికి, బంటి యూత్ ఫోర్స్‌కు ముందుగా తనకు ఓట్లు వేసిన 89,806 మంది ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి), క్యామ మల్లేష్, దండెం రాంరెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన అనంతపద్మనాభ స్వామి ఆలయం

**కొత్తూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** అనంతపద్మనాభ స్వామి ఆలయానికి భక్తజనం పోటేత్తుతున్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో ఉన్న అనంత పద్మనాభ స్వామిని దర్శించుకునేందుకు దూర ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తున్నారు. కోరిన కోర్కెలు తీరుతున్నాయని నమ్మకంతో భక్తజన సమూహం పరవాళ్లు తొక్కుతుంది. ఆహ్లాదకర వాతావరణంలో అత్యంత సుందరంగా నిర్మించబడింది. పద్మనాభ స్వామి ఆలయం కోరిన కోరికలు తీరే్చ కొంగుబంగారంలో విరాజిల్లు తున్న పద్మనాభ స్వామిని దర్శించుకునేందుకు ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు. భక్తితో పాటు ఆహ్లాదకర వాతావరణంలో మానసిక ప్రశాంతత భక్తులకు లభిస్తుంది. దీంతో ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు.




**ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ**

భక్తుల కొంగు బంగారంలా విరాజిల్లుతున్న అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ముందుంటున్నామన్నారు. ఆలయ పాలక మండి సారథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఏకైక అనంతపద్మనాభ స్వామిని దర్శించుకునేందుకు ప్రతిరోజు వెయ్యి మంది పైగా భక్తులు వస్తున్నారు. తమ కోరిన కోరికలు తీరుతున్నందు వల్లే వస్తున్నామని ఇక్కడికి వచ్చిన భక్తులు చెబుతున్నారని మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు.



ప్రార్థన చేస్తున్న భక్తులు

## మెథడిస్ట్ జాతరకు వరుసలు

**ధారూర్ డిసెంబరు 10,ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని స్టేషన్ ధారూర్,దోర్నాల్ గ్రామాల మధ్య కాగ్నా నది ఒడ్డున ఉన్న మెథడిస్ట్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలో అడుగు పెట్టింది.ఇందుకోసం అధికారులు,నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా దక్షిణాది రాష్ట్రాల నుంచి కూడా క్రైస్తవులు ,భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారు.ఇక్కడి కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం, ఈ ఉత్సవాలను పురస్కరించుకుని దక్షణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనున్నది. మెథడిస్ట్ పేరున ఉన్న క్రైస్తవులు వికారాబాద్ పేరున కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా బిషప్‌ల పర్యవేక్షణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.జాతర ప్రాంగణంలో తాగునీరు,మరుగుదొడ్లు,స్నానాల గదులు,ఫ్లడ్‌లైట్లు, చెత్తకుండీలు, మెడికల్ క్యాంపు,తదితర సౌకర్యాలు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.



చైర్మన్ కొండల్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** పదవ తరగతి పూర్వ విద్యార్థులు సంయుక్తంగా కలిసి తోటి విద్యార్థి మృతి చెందడంతో ఆదివారం దాదాపు 80 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడకు చెందిన జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 2005, 2006 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వపు విద్యార్థులు తమ స్నేహితురాలు అతియా బేగం ఇటీవల మృతి చెందింది. దీంతో మృతురాలు కుటుంబ సభ్యులకు తమ సహాయంగా 80 వేల రూపాయల నగదు అందజేసినట్లు తెలిపారు. ఇందులో మృతురాలు కూమారుడు ఆర్సాలన్ చదువు నిమిత్తం 40 వేల ఆదివారం రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ బ్యాండ్‌ను మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. మృతురాలికి చైర్మన్ కొండల్ రెడ్డి ఐదు వేలు, కాంగ్రెస్ నాయకుడు ఎస్. శ్రీకాంత్ రెడ్డి ఐదు వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. పూర్వపు విద్యార్థులు ఉషా, కల్యాణ్‌లకు చేరో 20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్, తౌర్య నాయక్‌తో పాటు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్మికుల కమిటీ ఎన్నిక




మొయినాబాద్‌లో గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**మొయినాబాద్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మొయినాబాద్ మం దలం నూతన పంచాయతీ కార్మికుల కమిటీ ఎన్నిక ఆదివారం జరి గింది. మొయినాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో నూతన కమి టీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన మండల అధ్యక్షు డిగా ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా కృష్ణ, మండల ఉపాధ్యక్షులుగా మాణిక్యం, వెంకటేష్, యాదయ్య, సహాయ కార్యదర్శులుగా రమేష్, నరసింహ, యేస య్య, సామెల్, మండల కమిటీ సభ్యులుగా 38 మందిని ఎన్నుకు న్నారు.సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్‌కు మార్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్థులు

**షాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాలె యాదయ్యకు షాబాద్ మండల పరిధిలోని సంకేపల్లిగూడ గ్రామస్థులు ఆదివారం చేవెళ్లలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి దర్శన్, నాయకులు మహేందర్, ప్రవీణ్, మహేష్, శివకుమార్, యాదయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలి

**మర్పల్లి, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరగా కోలుకోవాలని మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు చర్చిలో, మజీదులో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవత పోచమ్మకు కొబ్బరికాయలు కొట్టి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు దాసు, ప్రభాకర్, విజయ్, అన్వర్, సుధాకర్, యాదగిరి, నవీన్, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి కానీ పనులకు బిల్లులు చెల్లించొద్దు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో వివిధ నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న నాయకులు అన్ని లెక్కలు తేలాకే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన అదివారం విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుల పనులకు సంబంధించిన బిల్లులను మంజూరు చేసుకుంటున్నారని అరోపించారు. పనులు కాకున్నప్పటికీ పనులు పూర్తి చేసినట్లు లెక్కలు చూపించి తారుమారు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏ ఒక్క బిల్లును కూడా అధికారులు మంజూరు చేయొద్దన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు సైతం స్పందించి పెండింగ్ బిల్లులు అపాలని పనులు పూర్తియితే తప్ప ఒక్క పైసా కూడా చెల్లించొద్దన్నారు. నాయకులు గయాజుద్దీన్, రాశాద్, ఇస్మాయిల్, సజ్జు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** సిద్దిపేట పరిసర ప్రాంత గ్రామ మహిళలకు గత 20 యేండ్లుగా ఉపాధి కల్పిస్తూ ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా నిలబడుతుందని సంస్థ అధ్యక్షురాలు వడ్డెపల్లి స్వరూపరాణి తెలిపారు. ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ 30 రోజుల పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 యేండ్లు నిండిన మహిళలు అధార్ జిరాక్స్ కాపీ, 2 పాస్ ఫొటోస్‌తో సంస్థ అఫీస్‌లో నమోదు చేసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి

## హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**శంకర్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి డిమాండ్ చేశారు. ఆదివారం నాడిక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పదేళ్ల పాటు మోసం చేసిందని, ఎటువంటి ఉద్యోగావకాశాలు కల్పించలేదని అన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల్లో పని చేస్తున్న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్‌లు, సిఐ, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. విఆర్ఓ వ్యవస్థను మళ్లీ తీసుకువచ్చి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కూడా కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు



చందిప్పలోని మరకత శివాలయంలో కార్తీక మాస పూజలు నిర్వహించిన భక్తులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా శంకర్‌పల్లి మండలం చందిప్ప గ్రామంలోని మరకత శివాలయంలో ఆదివారం నాడు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయానికి చేరుకుని రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, లక్ష తులసి అర్చనను భక్తి శ్రద్ధలతో చేశారు. కాలభైరవునికి రుద్రాభిషేకం, శ్రీశైలం అడవుల నుంచి తెచ్చిన 108 రకాల మూలికలతో మూలికాభిషేకం, వెయ్యి లీటర్లతో పంచామృత అభిషేకం, 100 కిలో పసువు కుంకుమతో గౌరి శంకర అభిషేకం, వంద కిలోల భస్మాభిషేకం, 200 కిలోల పండ్లభిషేకం, విశేష సువర్ణాభిషేకం, కోటి పుష్పాభిషేకం నిర్వహించారు. 11వ శతాబ్ధం నాటి చాణుక్యులు ప్రతిష్టించిన బ్రహ్మసుత్రం గల మరకత శివాలయానికి ఇటువంటి అభిషేకాలు చేయడం భక్తుల పూర్వ జన్మ సుకృతమని అన్నారు. అనంతరం వచ్చిన భక్తులు కార్తీక దీపాలను వెలిగించి వారి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సదానందం గౌడ్, దయాకర్, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే ఫైల్స్ మాయం

**బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి విజయ్‌కుమార్**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాజి మంత్రులు చేసిన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికే ప్రభుత్వ కార్యాలయాల నుండి ఫైల్స్, కిలక పత్రాలు మాయం చేస్తున్నట్లు బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రదినిధి విజయ్‌కు మార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం మారడంతో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి బయటపడే అవకాశం ఉన్నందున్న కిలక పత్రాలు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు రాత్రికి రాత్రే మాయం చేయడం అదేవిదంగా దీనిలో ఓఎస్‌డి సహా కార్యాలయ సిబ్బంది అనుమానితులుగా ఉండటం శోచనీయమన్నారు. విద్యాశాఖ కార్యాలయం, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో చోరీలకు పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వరుస ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటనలు మరే శాఖలో జరగకుండ చర్యలు తీసుకోని గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరించాలని ప్రభుత్వాన్ని కోరారు. దోషులు ఎంతటి వారైన ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం కలిగించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మీ మహిళాలకు ఎంతో మేలు



మహాలక్ష్మీ ఉచిత బస్సును ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 10,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచన మహాలక్ష్మీ పథకం వల్లన మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్ అన్నారు. ఆదివారం ఎదిర, కాస్లాబాద్, రావిర్యాల గ్రామాల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఆర్‌టిసీ బస్సు ప్రయాణాన్ని వారు ప్రారంభించారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం ఎంతో సంతోషకరమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికలలో ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలను రాబోయే కొన్ని రోజుల్లో అమలు పరుస్తుందని వారు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెష్, పాపయ్య, జక్కని రవి, సురేందర్, జంగీర్, భాస్కర్, నీలయ్య, జంగయ్య, బుచ్చిలింగం, రామకృష్ణ, చంద్రయ్య, నందు, మహెందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



సామాజిక సమరసత ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** శంకర్‌పల్లిలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఆదివారం నాడు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజల అనంతరం జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత సంఘటన కార్యదర్శి భాస్కర యోగి మాట్లాడుతూ భక్తి భావనను మనం పూజ, వ్రతం, యజ్ఞం, యాగం రూపాల్లో వెలిబుచ్చుతామని అన్నారు. పంచభూతాలకు కులం, మతం, బీద, ధనిక వ్యత్యాసం లేదని అన్నారు. గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని అందరిని ఒకేలా చూస్తాయని అన్నారు. నారాయణుడు సత్యం అని, సత్యనారాయణ వ్రతం ద్వారా భక్తి, ముక్తి లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ దేవేందర్‌రాజు, విభాగ్ కార్యవాహ అనంతరెడ్డి, సామాజిక సమరసత కన్వీనర్ దామోదర్‌రెడ్డి, స్వయం సేవకులు, కార్యకర్తలు శ్రీపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, అచ్చిరెడ్డి, రాజు పంతులు ఉపాధ్యాయులు నందు, లక్ష్మారెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శ్రీనివాస్ బాలాజీ, మొగులయ్య, రమేష్ రాములు, యాదయ్య, శ్రీకాంత్, రాజేందర్, హరిశంకర్, వెంకటేశ్వర్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

**పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వచ్చింది ప్రజా ప్రభుత్వమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వార పేదలకు రూ.10లక్షల ఉచిత వైద్య పథకాలను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. వచ్చే వంద రోజుల్లో ఇచ్చిన గ్యారంటీలన్ని ప్రారంభిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ అవసరం లేదని తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. మిగులు ఆదాయంతో ఏర్పడ్డ తెలంగాణలో గత ప్రభుత్వం అవినీతి పాలనతో అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నెత్తిన గత ప్రభుత్వం రూ.5లక్షల కోట్ల అప్పులు తెచ్చిపెట్టిందని తెలంగాణ వచ్చిన పదేళ్లు పేదలకు ఏలాంటి న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు తీరిగాను ఏ గ్రామం, మున్సిపాలిటీలో సరైన అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాలను, మున్సిపాలిటీలను ప్రభుత్వంతో పోట్లాడి సమగ్రాభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని దీమా వ్యక్తం చేసారు. జిల్లా అధనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డిఓ అనంత రెడ్డి, జెడ్పిటిసి మహిపాల్, అర్టీసి డిఎం వెంకటనరసప్ప, అసిస్టెంట్ డిఎం సరస్వతి, మున్సిపాలిటీల చైర్‌పర్సన్‌లు కప్పరి స్రవంతి, కొత్త హార్థిక, తహసీల్ధార్ అన్వర్, ఎంపిడిఓలు వెంకటమ్మ, శ్రీనివాస్, వైద్య శాఖ అధిరకారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాపుణ్యఫలం

**కొత్తూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మనం చేసే కర్తవ్యంతో పాటు పుణ్యకార్యక్రమాలు చేయడం మానవ విధి అందులో అన్నదానం చేయడం మహాపుణ్యఫలం ఆకలి తీర్చడం ఒక గొప్ప పుణ్యకార్యమని ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ పురపాలికలో శ్రీఅయ్యప్ప సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 41రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమంలో ఆదివారం ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. శ్రీఅయ్యప్ప సేవా సమితి సా ్వములు ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... అన్నదానం చేయడం గొప్పసంకల్ప కార్యక్రమమని అన్నారు. అన్నదానం వల్ల ఎంత పుణ్యప్రతి కలుగుతుందన్నారు. అందులో మాల ధరించిన స్వాములకు అన్నదానం చేయడం శ్రీ అయ్యప్ప స్వామికి ప్రసాదం సమర్పించినట్టుగా మన నమ్మకమన్నారు. గురుస్వామి హరిజీవన్‌స్వామి, అయ్యప్ప స్వాములు దాసరి నరసింహా ్మ, దాసరి శ్రీను, చిన్నారెడ్డి, శ్రీధర్, తదితరులు ఉన్నారు.


దామోదర్ రాజనర్సింహాకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

## శివంపేటలో మంత్రి దామోదర్‌కు ఘన స్వాగతం

**చౌటకూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా తొలిమారు మండలానికి చేరుకున్న దామోదర్ రాజనర్సింహాను కాంగ్రెస్ నాయకులు శివంపేటలో ఘనస్వాగతం పలికారు. జోగిపేటలో మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించడానికివెళుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరత్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలువేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు ఈశ్వర్‌గౌడ్, శివపేట ఎంపిటిసి సభ్యులు కిరణ్‌గౌడ్, బిసిసెల్ మండల అధ్యక్షులు, కో-ఆపరేటివ్ డైరెక్టర్ నాగమల్లేశం, మైనార్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు యండి జావీద్, విశ్వకర్మ మండల అధ్యక్షులు కమ్మరి అశోక్, రజక సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ అశోక్, శివంపేట గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎల్ఎజ్ రాజు, శివంపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, వెండికోల్ మాజీ సర్పంచ్ మల్లేశం కోర్పోల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మురళీధర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## వన భోజనాలతో ఐక్యత భావం మెరుగు : ఎమ్మెల్యే


ఎమ్మెల్యే ప్రభాకర్‌ను సన్మానిస్తున్న లింగాయత్ సమాజ్ బాధ్యులు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** వనభోజనాలతో ప్రజల్లో ఐక్యతభావం పెరిగే అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కలబ్‌గూర్ మంజీరా డ్యామ్ శివాలయంలో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో వన భోజనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను లింగాయత్‌లు సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ లింగాయత్‌లకు అందుబాటులో ఉంటా సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరప్ప, జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్, శివకుమార్, రాజు, ధనుంజయ్, రాజేశ్వర్ స్వామి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, శ్రీదర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీకాంత్, శ్రావణ్‌రెడ్డి చక్రపాణి, వాజిద్, వీరశైవ లింగాయత్ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలుచేయడం ఖాయం


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంతోష్‌గుప్త

**శివ్వంపేట, డిసెంబర్10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించడం సంతోషకరమని ఆ పార్టీ రాష్ట్ర నేత ఉప్పల సంతోష్‌కుమార్‌గుప్త అన్నారు. ఆదివారం శివ్వంపేటకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేవడం ఖాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మీ పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని, ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలకు పెంపు పథకాలను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అనే నినాదం ప్రజానికంలో నిండుగా ఉందని, వారందరూ కలిసి అధికారాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పగించారని సంతోష్‌గుప్త అన్నారు. ఇందిరా గాంధీ రాజ్యం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష వల్లే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారెంటీలను ఇచ్చిందన్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు.

## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు : ఎమ్మెల్యే


మిషన్ భగీరథ కనెక్షన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ప్రణీత్ పనోరమ కాలనీలో మిషన్ భగీరథ కనెక్షన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి మంచినీరు అందించాలన్న లక్ష్యంగా 100 కోట్ల రూపాయలతో ఇప్పటికే ఐదు రిజర్వాయర్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తిచేస్తూ మంచినీటిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, వార్డు కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, సర్పంచి కృష్ణ, సీనియర్ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 13న నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

**పటాన్‌చెరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఈ నెల 13న పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి చేపడుతున్న పనుల పురోగతి నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనుల రూపకల్పనలపై అన్ని విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి

# 'మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ'ని సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించడం హర్షణీయమని, ఇలాంటి పథకాలు అమలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసి ఆధ్వర్యంలో ఆర్టీసి, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసి అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో గతంలో రూ. 5 లక్షల వరకు వైద్య సేవలు అందుకునే అవకాశం ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షలవరకు వైద్యం అందుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ప్రజలు ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యచికిత్సలు అందుకునేందుకు ప్రభుత్వం అనుమతి పొంది ఆసుపత్రుల వివరాలు, వాటి ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.


మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**ఎంపి, ఎమ్మెల్యేల ఫొటోలు లేవని బిఆర్ఎస్ నేతల రగడ...**

ఆదివారం పట్టణంలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవ సభలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన బ్యానర్‌లో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఫొటోలు లేకపోవడంతో బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి ఆహ్వానించి బ్యానర్‌లో ఎమ్మెల్యే ఫోటో లేకుండా చేయడం దళిత ఎమ్మెల్యేను అవమానించడమే అని నాయకులు అధికారుల ముందు నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నేతల ఆగ్రహాన్న గ్రహించిన అధికారులు అప్పటికి అప్పుడు ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఫోటోల తెప్పించి బ్యానర్‌పై అంటించడంతో నాయకులు తమ గొడవను సద్దుమణిగించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జిఆల్ల ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్ శంకర్, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీదర్, ఆర్టీసి డిపో మేనేజర్ వెంకటనారాయణ, తహసీల్దార్ ఎస్ రవీందర్, ఎంపిడిఓ పి సుమతి, సొసైటీ చైర్మన్ స్రవంతి అవరింద్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఆదివారం పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచిచేసే పథకాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిఆర్‌డిఎపిడి శ్రీనివాసరావు, ఆసుపత్రి ముఖ్య అధికారి వసుంధర, ఎంపీపీలు సుష్మాశ్రీ, వేణుగోపాల్‌రెడ్డి ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీలు సుధాకర్ రెడ్డి, కుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్లు తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్‌రెడ్డి, లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్లు నరసింహాగౌడ్, రాములుగౌడ్, కార్పొరేటర్లు సింధు, ఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్; వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్; సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలి

### ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్

**కొండపాక, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** సిఎంఆర్ఎఫ్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి నిరుపేదలకు అండగా నిలువాలని ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన లకుడారంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకున్న వారిని అదుకోవడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిందని గుర్తు చేశారు. అనంతరం కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన ఎం డి. దస్తగిరికి రూ॥ 22 వేల, నాగపూరి యాదయ్యకు రూ॥ 22 వేల విలువ గల సిఎంఆర్ఫ్ చెక్కులను అందించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ॥ 10 లక్షలకు పెంచడం నిరుపేదలకు మేలు చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేసై హర్షిస్తామని, ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ఆరోగ్యశ్రీని రోగులు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్



మాట్లాడుతున్న తహసీల్దార్ రవీందర్‌రెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీని రోగులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ తహశీల్దార్ రవిందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ పథకం ఆర్థిక పరిమితి రూ10లక్షలకు పెంపు పథకాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీని 10లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. నూతన ఆరోగ్యశ్రీలు, రేషన్ కార్డు ప్రక్రియ ఇంకా మొదలు కాలేదని, ప్రభుత్వం నుండి ఆదేశాలే రాగానే సమాచారం అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీలో అనుసంధానమైన ఆసుపత్రులలో మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ ప్రభాకర్, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు వైద్య సిబ్బంది శబ్దప్రకాష్, కనుకయ్య, రమేష్, కోటి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎంపిపి

**మర్కుక్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను ఆదివారం ఎంపిపి పాండుగౌడ్ పరామర్శించారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పోచి కనకయ్య, బొడ్డు సంతోష్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాలను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపిపి పాండుగౌడ్ పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు నాయకులు బొడ్డు స్వామి, నర్సింలు, శ్రీకాంత్, భూపాల్, కనకయ్య, శ్రీశైలం తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న పచ్చిమట్ల రవీందర్‌గౌడ్

## పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

### -బిసి సంక్షేమ సంఘ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్‌చేశారు. ఆదివారం బిసి సంక్షేమ సంఘం, రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ శాసనసభ్యులుగా భారీ మెజారిటీతో గెలుపొంది బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రిగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రంలో రాజకీయంగా బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈసారి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమన్నారు. అలాగే హుస్నాబాద్‌లో బిసి హాలు ఏర్పాటు చేయడంతోపాటు బిసి కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసి రుణాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్, ప్రధాన కార్యదర్శి వరియోగుల అనంతస్వామి, నాయకులు చారి, శంకర్ పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి


ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ గ్రామంలోని దర్గా వద్ద శనివారం రాత్రి ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం మత పెద్దలను కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు రాజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే, కుంగ్‌ఫూ పోటీలో విద్యార్థినుల ప్రతిభ

**చిన్నశంకరంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** కరాటే, కుంగ్‌ఫూలో చిన్నశంకరంపేట మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీల అత్యుత్తమ ప్రతిభ కనభరిచారు. ఆదివారం భాగ్యనగరంలోని రాష్ట్ర స్థాయిలో నిర్వ హించిన కరాటే, కుంగ్‌ఫూలో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాల్లో పాఠశాల విద్యార్థినిలు గెలుపొందారని, ప్రధానోపాధ్యాయులు పుష్పవేణి తెలిపారు. విజేతలుగా నిలిచిన అంజలిపాండే, ప్రసన్న, రేణుకలను కరాటే ఉపాధ్యాయుడు కిషన్ స్వామిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

## ఆర్టీసీలోనే సురక్షిత ప్రయాణం : ఆర్డీవో

**హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వార చేపట్టిన ఉచిత ఆర్టీసి ప్రయాణాన్ని ఆదివారం రోజున హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లుతో కలసి జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు ప్రయాణం చేసే విద్యార్థినిలు, కూరగాయలు అమ్మే మహిళలు, ఉద్యోగ రీత్య వెల్లే మహిళలకు ఈ ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆర్టీసి బస్సులలోనే సురక్షిత ప్రయాణం సాగిస్తూ సుఖంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.


ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో బెన్‌షాలోమ్


మహాలక్ష్మి ఉచిత ప్రయాణపథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, డిసెంబర్ 10ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రయాణన్ని ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి జెండాఊపి రాజీవ్‌చౌక్ వద్ద బస్సును ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన రాష్ట్రంలో ఆరు గ్యారంటీల్లో భాగమైన ఒకటి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాన్ని మెనిఫేస్టేలో పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు బసులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆనంద్‌స్వరూప్‌షెట్కార్, మున్సిపల్ కౌన్సిలర్లు దారం శంకర్‌సేట్, వివేకానంద, హన్మానండ్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, నారాయణఖేడన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహేర్ అలీ, ఆర్డీసీ డిఎం మల్లేశయ్య, మార్కెటింగ్ సెల్ ఇంఛార్జి పాండు, పాల్గొన్నారు.

**పేదలకు వరం 'రాజీవ్ ఆరోగ్యశ్రీ'...**

**నారాయణఖేడ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుప్రతిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో ఇక నుంచి ఐదు లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్యక్రమంలో పి.సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ చాందీబాయి రాంచందర్, మునిన్సపల్ ఫ్లోర్‌లీడర్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, ఉప ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సేట్, కౌన్సిలర్లు హన్మాండ్లు, వివేకానంద, విఠల్ ఎంపీటీసీ, శంకర్ ముదిరాజ్ సంఘం తాలుకా అధ్యక్షులు, అల్కారి సత్యనారాయణ మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు తాహేర్ అలీ, స్వప్ప శంకరయ్యస్వామి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ సంజీవ్‌పటేల్, డీఎస్పీ వెంకట్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మనూర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన లబ్దిదారులకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. గ్రామానికి చెందిన సోను బాయి, వరుణ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మెరుగైన వైద్య చికిత్సకోసం సోనుబాయికి రూ. 49వేలు, వరుణ్ కుమార్‌కు రూ. 23500 చెక్కును అందించారు. కార్యక్రమంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులతోపాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్ పాల్గొన్నారు.

## ఏదుల్లాపూర్‌లో కొనసాగుతున్న గ్రామ దేవతల ప్రతిష్ఠ మహోత్సవాలు


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచి కీర్తన హనుమంత రావు దంపతులు

**శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** గ్రామ పరిధిలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామంలో మూడు రోజులుగా గ్రామ దేవతలకు పూజలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ సారథ్యంలో గ్రామస్తులతోపాటు సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు సహకారంతో నిర్వహిస్తున్న గ్రామ దేవతల ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం ప్రత్యేక పూజలు గ్రామం మధ్యలో నిర్వహించి ఊరి పొత్తి వేయడం జరిగింది. ఈ ఊరి పొత్తిలో భాగంగా గ్రామం నుండి ఎవరూ బయటకు వెళ్లకూడదని, ఇతరులు గ్రామంలోని రాకూడదని దేవతల అభిష్టం మేరకు నిర్ణయించడం జరిగింది. మూడు రోజులుగా ఏదుల్లాపూర్ గ్రామంలో గ్రామస్థులతో పాటు బంధువులతో పండుగ వాతావరణంగా కనిపిస్తుంది. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచి కీర్తన హనుమంతరావులు మాట్లాడుతూ ప్రతిష్టించిన గ్రామ దేవతలతోపాటు దేవుళ్ల ఆశీస్సులతో ప్రజలు, పాడిపంటలు సుభిక్షంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి కల్లూరి పాండు రంగం, కల్లూరి వెంకటేష్, జైపాల్‌రెడ్డి, సునందరెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్, యాదిరెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కల్లూరి ముత్యాలు పటేల్ ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధి కొర్విపల్లి గ్రామానికి చెందిన పోచయ్య కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు మైనంపల్లి హనుమంతరావు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపగా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగల రాంచందర్ వారికి అందించారు. మాజీ సర్పంచి రంగారావు 50 కేజీల బియ్యంను బాధిత కుటుంబానికి ఇచ్చారు. నర్సింలు, బాలమల్లు, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**చిన్నశంకరంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో అయ్యప్ప పడిపూజను మాలధార స్వాములు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రానికి చెందిన వెంకట్‌రాంరెడ్డి ఆదివారం శ్రీనివాస గార్డెన్స్‌లో అయ్యప్పస్వామి మహాపడిపూజను నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం..శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణ మారుమ్రోగింది. ఈ మహాపడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలకించారు. గత 18 సంవత్సరాలుగా అయ్యప్ప మాల దరిస్తున్నాని, ప్రతి సంవత్సరం మహాపడిపూజు ఘనంగా నిర్వహిస్తానని వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లుపల్లి, కామారం, గవ్వలపల్లి, నార్సింగి, చేగుంట మండలాల స్వాముల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి రూ.1,00,116 విరాళం

**వెల్దుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్తాల్‌పూర్ గ్రామ సమీపాన శ్రీలక్ష్మీనర్సింహస్వామి పురాతన దేవాలయం నెలకొని ఉంది. హస్తాల్‌పూర్ గ్రామస్థులు అట్టి లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయాన్ని పున:నిర్మించడానికి దాతలను విరాళాలు కోరడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచి పాండు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ పున:నిర్మాణం కోసం హైదరాబాద్‌కు చెందిన తాళం కృష్ణమూర్తి, ఇందిరాగుప్త 1,00,116 రూపాయలు ఆదివారం విరాళంగా అందించడం జరిగిందన్నారు. అలాగే వారు గుడి ట్రస్టు మెంబర్‌గా చేరడం జరిగిందన్నారు. అలాగే తాళ్లపల్లి లక్ష్మణ్, లక్ష్మీనందులు 25 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీరికి దేవాలయ ట్రస్టు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పాండు, ఆలయ కమిటీ ట్రస్టు సభ్యులు పెంటారెడ్డి తదితరులు ఉన్నారు.

## మూడు రోజుల కింద అదృశ్యం..నేడు శవమై...

**నిజాంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజు(30) మూడు రోజుల క్రితం అదృశ్యమై ఆదివారం గడిం చెరువులో శవమై తేలాడు. ఈ మేరకు పోలీసుల కథనం ప్రకారం.. రాజుకు కొన్ని రోజులుగా మానసికస్థితి సరిగాలేదని, మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని మృతుని తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగానే ఆదివారం శవమైతేలాడని తెలిపారు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శ్రీభవాని చిదంబరస్వామి శివాలయం

**మెదక్ అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ఓం నమఃశివాయ.. హర హర మహాదేవ.. శంభో శంకర.. హరోం హర.. అనే శివ నామ స్మరణతో శ్రీ భవానీ చిదంబర స్వామి శివాలయం మారుమ్రోగింది. పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీకోదండ రామాలయంలోని శ్రీభవానీ చిందంబర స్వామి శివాలయంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేకువ జాము నుంచే వేడుకలు ప్రారంభం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు అమ్మన్నగారి కృష్ణశర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ, సుప్రభాత సేవ, పుణ్యాహవచనం, అంకురార్పణ, అఖండ దీపారాధన, మహాన్యాసం తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 50 మంది వేద పండితులచే మహా రుద్రాభిషేకం ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా ఉదయం నుండి సాయంత్రం వరకు 600 సార్లు మహా రుద్రాభిషేకాలు చేపట్టారు. ప్రత్యేక అలంకరణలో పరమ శివుడు భక్తులకు దర్శనమిచ్చాడు. రాత్రి నక్షత్ర హారతి తొలిరోజు ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండవ సోమవారం తెల్లవారు జామున నుంచి సాయంత్రం ప్రత్యేక పూజాకార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో శాస్త్రుల రామకృష్ణ శర్మ, దేశాయిపేట అంకుశ్‌శర్మ, కరణం పవన్ కుమార్‌శర్మ, అభిలాష్‌శర్మ, శ్రీభాష్యం మధుసూదనాచార్యులు, కులకర్ణి పవన దత్తసాయిశర్మ, దేశాయిపేట లింగమూర్తి శర్మ, వైద్య శ్రీనివాస్ శర్మ, సోమశేఖరరావు, హర్షవర్ధన్ శర్మ, శ్రీవాండ్ల శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ సభ్యులు నందని శ్రీనివాస్, బద్రినాథ్, నంగరం మల్లేశం, భక్తులు పాల్గొన్నారు.


శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం